జ్వాల **దశ**
నిజం.. నిర్భయంగా..
బుధవారం 15-04-2026



WWW. DASHANEWS. COM



డా. బి. ఆర్. అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్బంగా తట్టి అన్నారంలో ఘన నివాళులు అర్పించిన సెంట్రల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కరాచారి, సుధాకర్ రెడ్డి, నల్ల ప్రభాకర్, బ్యాంక్ శ్రీనివాస్, లక్ష్మణ్ చారి, కట్ట మైసమ్మ శ్రీనివాస్, రవి, మీరేష్ గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు..-( దశ, పెద్ద అంబర్పేట్)

# మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బి. ఆర్. అంబేద్కర్

- ❖ *డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ ఖ్యాతి పొందారు.*
- ❖ *జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.*



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖమ్మం క్రాస్ రోడ్ కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన డా, బీఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.డాక్టర్,,బి.ఆర్అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, గొప్ప మహానీయుడు, అని కొనియాడారు. బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలతో పాటు స్త్రీలకు కూడ అనేక హక్కులు కల్పించారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈ స్థానంలో ఉన్నానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని మహిళా రిజర్వేషన్లు, మహిళలు చదువుకోవడానికి కూడా అనేక అవకాశం కల్పించారన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, జిల్లా అధికారులు, సూర్యాపేట తహసిల్దార్ కృష్ణయ్య, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రెసిడెంట్ గుడిపూడి నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, సీనియర్ జర్నలిస్ట్, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, నాయకులు , చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ఎర్ర వీరస్వామి, ములకలపల్లి రాములు, డాక్టర్ రామ్మూర్తి, పల్లెటి లక్ష్మణ్, టిఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయాలు సాధించాలి

- ❖ *BRS పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి*



**దశ, పినపాక:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాధించాలని బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో గల BRS పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు జి.రామకృష్ణ, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, మాజీ జెడ్పీటీసీ దాట్ల వాసుబాబు, మజీ పీఏసీఎస్ చైర్మన్ రవివర్మ, జిల్లా నాయకులు కోలేటి భవానీ శంకర్, మండల నాయకులు పోలిశెట్టి సత్తిబాబు, కొండేరురాము,దాసరిరవి,సిహెచ్‌సత్యం,బుల్లబాబు,ముక్కువెంకటేశ్వరరెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, వీరస్వామి, నరేష్ సాంబశివరావు, సారమ్మ, ప్రశాంత్, చంటి, దుర్గారావు, అశోక్, ధర్మయ్య, బూర రమేష్, సుధాకర్, అంకిరెడ్డి, విల్సన్, రాయలబాబు, ప్రవీణ్, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

- ❖ *సమానత్వం, న్యాయం పట్ల నిబద్ధతకు పిలుపు - సికింద్రాబాద్ కానిస్టెన్సీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ...!!!*



**దశ, తార్నాక:** భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. తార్నాక పరిధిలోని మణికేశ్వరి నగర్ లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కానిస్టెన్సీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను భారతదేశ చరిత్రలో చిరస్మరణీయ వ్యక్తిత్వంగా, రాజ్యాంగ రూపకర్తగా అభివర్ణించారు. సామాజిక అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితం ప్రతికూల పరిస్థితులపై మానవ సంకల్పం సాధించిన విజయానికి ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ వేముల శ్రీనివాస్, గండికోట కుమార్, జీ వెంకటేష్, వరికుప్పల రవి, లింగయ్య, పీ వెంకటేష్, వరదరాజు,ఎస్ అశోక్, కే రాజేష్,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సూర్యాపేట ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్యాంగం కల్పించిన ఫలాలు సమాజంలోని అట్టడుగు స్థాయి వ్యక్తికి కూడా అందేలా చూడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన్సూర్ బాయ్, రాజు, సత్యం, అలీ భాయ్, శ్రీను, పవన్, చిన్న శ్రీను, మనో, భవాని, కీర్తి, సతీష్, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**దశ, ఓయూ:** అంబేద్కర్ 135వ జయంతి ని పురస్కరించుకొని లాలాపేట లోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి , బిజెపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ వర్కర్లను శాలువాలతో సత్కరించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేసే విధంగా ప్రవర్తిస్తుందని, పేరుకు మాత్రమే రాజ్యాంగాన్ని చేతిలో ధరిస్తారని మండిపడ్డారు. కాంగ్రెస్‌ఏతర పార్టీల అధికారంలో అంబేద్కర్ కు భారతరత్న వరించిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో అంబేద్కర్ ను గౌరవించే విధంగా ఆయన చదివిన తిరిగిన ప్రదేశాలను పంచ తీర్థలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలను రిజర్వేషన్లు కల్పించిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి మహనీయుని ఆశయాలు కొనసాగే విధంగా రాష్ట్ర ప్రజలు ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో



బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, వేణు యాదవ్, శారద మల్లేష్, పోచయ్య యాదవ్, మేకల సారంగపాణి, రాము వర్మ, శ్రీనివాస చారి, వీరన్న, శివారెడ్డి, కృష్ణమూర్తి, బిక్షపతి యాదవ్, రామకృష్ణ, కొన్నే సంపత్,మహేష్, రాజు జైన్, బిజెపి మహిళా నాయకులు జ్యోతి, అనిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

**దశ, నేరేడుచర్ల న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను సిపిఎం పార్టీ కార్యాలయం అరి బండి భవన్లో మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సమాజంలో కులవివక్షతతో పేదరికంతో అవమానాలతో జీవనాన్ని కొనసాగించిన బడుగు బలహీన వర్గాల, పేదల గురించి ఆయన ఎంతో పోరాడారని, అంబేద్కర్ 1948లో కార్మిక వర్గానికి



కనీస వేతన చట్టాన్ని రూపొందించారని మహిళలకు ప్రశ్ని సెలవులు కల్పించాలని అంతకుముందే కమ్యూనిస్టులు నాయకత్వంలో బొంబాయిలో జరిగిన నువ్వులు మిల్లు కార్మికుల పోరాటంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొని సంపూర్ణ సంఘీభావం తెలిపారు అన్నారు బిజెపి సర్కార్ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని కార్మికుల పొట్టలు కొడుతూ కార్పొరేట్ల బొజ్జలు నింపుతూ కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తుందని ఇదేనా అంబేద్కర్ ఆశయాన్ని గౌరవించడం అంటే అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతదేశంలో కుల వ్యవస్థ పోయినప్పుడే సమ సమాజం ఏర్పడినప్పుడే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నాగేష్ ,సిఐటియు మండల కన్వీనర్ లీల రామ్మూర్తి, గుర్రం ఏసు ,కోదాటి సైదులు, ఏడుకొండలు, సుమలత ,వెంకటమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ లో మాదిగ హక్కుల దండోరా అధ్యక్షుడు కొంగరి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...



**దశ ఓయూ:** అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.ఈ విషయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకొని ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలి అని మాదిగ హక్కుల దండోరా అధ్యక్షుడు కొంగరి శంకర్ అన్నారు. అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొంగరి శంకర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలు కొనసాగే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా మాదిగ హక్కుల దండోరా పని చేస్తుందని తెలిపారు. ఓయూ జేఏసీ చైర్మన్ అరుణ్ కుమార్, ఓయూ ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు, ఓయూ విద్యార్థులు ఈ ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



**దశ, మణుగూరు :** పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన మణుగూరులో డిఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ నాగబాబు, సింగరేణి జీఎం రాంచందర్, డీజీఎం రమేష్, మణుగూరు తహసిల్దార్ నరేష్, మున్సిపల్ కమీషనర్, బార్ అసోషియేషన్ అధ్యక్షులు గురుకృష్ణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు,ఎంఆర్‌పీఎస్, బీసీ జేఏసీ నాయకులు బుర్రా సోమేశ్వర్ గౌడ్,వివిధ ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.


## అంబేడ్కర్ ఆలోచనలు ప్రపంచానికి అవసరం

- ❖ *ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియా నాయక్*



**దశ, ఇల్లెందు:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచానికి అవసరమని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ తెలిపారు. మంగళవారం ఇల్లెందు బస్టాండ్‌సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు మహ్మద్ జబ్బార్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లెందు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మాణికేశ్వర్నగర్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**దశ, ఓయూ:** రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.సికింద్రాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి గండికోట కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సికింద్రాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆదం సంతోష్కుమార్ ముఖ్యతిధిగా హాజరైనారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళ్లు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పించారు.